మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



### గ్రూప్ 2 అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి

## సకాలంలో చేరుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 13 ప్రభాతవార్త :** గ్రూప్ 2 అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. డిసెంబర్ 15,16 ఆదివారం, సోమవారం నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్షలకు అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఉదయం 10 నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 నుండి 5.30 వరకు నిర్వహించే గ్రూప్ 2 పరీక్ష రాసేందుకు అభ్యర్థులు నిర్ణీత సమయం అంటే ఉదయం 9.30 మధ్యాహ్నం అయితే 2.30 కి నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదని తెలియజేశారు. సమయానికి చేరుకునేలా ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను చూసుకోవాలన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని అర్థంచేసుకుని పాటించాలని కోరారు. అదేవిధంగా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక కార్డు ఒరిజినల్ గుర్తింపు కార్డు మాత్రమే తీసుకొని రావాలని కలర్ జీరాక్స్ కాపీ తెచ్చిన చెల్లదని తెలియజేశారు. విద్యార్థులు బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు తప్ప మరే విధమైన వస్తువులు పరీక్ష కేంద్రంలోకి తీసుకురావడానికి అనుమతి లేదు. సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పేజర్స్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, గడియారం, గణిత టేబుల్, లాగ్ పట్టికలు, పర్స్, పరీక్ష ప్యాడ్ , నోట్ బుక్స్ లేదా విడి పేపర్లు, ఆభరణాలు (మంగళ సూత్రం, గాజులు తప్ప) హ్యాండ్ బ్యాగులు, పౌచ్ లు తీసుకొని రావద్దని వాటిని ఎట్టిపరిస్థిల్లోనూ అనుమతించేది లేదన్నారు. ఒకవేళ డౌన్ లోడ్ చేసుకున్న హాల్ టికెట్ బ్లర్ గా ఉన్న, ఫోటో సరిగ్గా కనిపించకపోయినా (3) పాస్పోర్ట్ సైజ్ ఫోటో లతో వెబ్సైట్ లో పెట్టిన ప్రోఫార్మ లో అండర్ టేకింగ్ లెటర్ పై గెజిటెడ్ అధికారి సంతకం తీసుకొని రావాల్సి ఉంటుందని తెలియజేశారు. దివ్యాంగులు పరీక్ష రాసేందుకు స్క్రయిబ్ అర్హత కలిగిన వారు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ చీఫ్ సూపరిండెంట్ కు చూపించాల్సి ఉంటుందని తెలిపారు.

## పాఠశాల నుంచే ప్రయోగాత్మక బోధన

**నూతన ఆవిష్కరణలతో సమస్యలకు పరిష్కారం: కలెక్టర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 13 ప్రభాతవార్త:** పాఠశాల స్థాయిలో ప్రయోగాత్మక బోధనలకు శ్రీకారం చుట్టాలని, జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు చాలా అద్భుతంగా ఉన్నాయని విజయేంద్ర బోయి అన్నారు. మహబూబ్‌నగర్‌లోని ఫాతిమా విద్యాలయంలో జరుగుతున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ ఉదయం సందర్శించారు. ప్రదర్శించిన ప్రయోగాలను నిశితంగా పరిశీలించడంతోపాటు ప్రయోగాల ప్రాధాన్యతను అడిగి తెలుసుకున్నారు. అనేక సమస్యలకు చక్కని విద్యార్థులు చూపించగలిగారని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు తనను అమితంగా ఆకర్షించాయని పరిసరాల్లో ఉత్పన్నమయ్యే పలు సమస్యలకు నూతన ఆవిష్కరణల ద్వారా పరిష్కారాన్ని చూపించడం ప్రశంసనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రకృతి విపత్తుల్లో సెన్సార్‌ల ద్వారా అప్రమత్తమయ్యే ప్రయోగాలు అగ్ని ప్రమాదాల నివారణ శుద్ధమైన నీటిని అందించడానికి పరిష్కార మార్గాలు వర్మి కంపోస్టు తయారీ వంటి పలు ప్రయోగాలు ఎంతో ఉపయుక్తమని కలెక్టర్ అన్నారు. జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో ఇంతవరకే గుర్తింపు పొందారని వారి ప్రేరణతో మరింత మంది ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్, సైన్స్ అధికారి శ్రీనివాసులు సీఎంఓ బాలు యాదవ్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, విద్యాశాఖ పర్యవేక్షకులు శంభుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పదర్శనలను తిలకిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## గ్రూప్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

**నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట టౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రం నందు డిసెంబర్ 15 మరియు 16 తేదీలలో జరిగే టీజీపిఎస్ సి గ్రూప్॥ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) (144 సెక్షన్) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 మరియు 16 తేదీలలో జిల్లా కేంద్రంలో మొత్తం13 గ్రూప్ ॥ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాల వద్ద 15 న ఉదయం 6:00 గంటల నుంచి 16 వ తేది సాయంత్రం 6:00 వరకు ఆంక్షాలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## మార్గదర్శకాలు పాటించాలి

**ఎలాంటి తప్పిదాలకు తావివ్వద్దు**

**ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్ విజయేంద్ర బోయి**

**మహబూబ్‌గర్ బ్యూరో, డిసెంబరు 13 ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం పరిశీలించారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పాత పాలమూరు ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజా పాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్‌లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కలెక్టర్ తో పాటు గృహ నిర్మాణ డి.ఈ.విజయ్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



సర్వే వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## మక్తల్ రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుకోసం

## ఉద్యమంలో నేను ముందుంటా : ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్, డిసెంబరు 13ప్రభాతవార్త:** మక్తల్ రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నెహ్రూగంజ్ లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి మక్తల్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లానాయకులు ఏ. సలీం, ఎస్. కిరణ్ అధ్యక్షత వహించగా డా. వాకిటి శ్రీహరి శాసనసభ్యులు మక్తల్ మాట్లాడుతూ మక్తల్ పట్టణ పరిసర ప్రాంతాల్లో రాజకీయంగా, ఆర్థికంగా, వ్యవసాయ వనరుల కలిగిన ప్రాంతం, 7 మండలాలు కలిగిన నియోజకవర్గ కేంద్రం. రైల్వే స్టేషను, రవాణా సౌకర్యాలకు అనుకూలంగా ఉన్న కేంద్రం. ఈ మధ్యకాలంలోనే కోర్టు, ఫైర్ స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ రావడం జరిగింది. కృష్ణ మండల పరిధిలో రైల్వే జంక్షన్, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతం మన మక్తల్ నియోజకవర్గంలో ఉన్నవి. సంగంబండ రిజర్వాయర్ ద్వారా నీటి వనరులు కలిగినటువంటి నియోజకవర్గం. 16 లిఫ్టులు కలిగిన ప్రాంతం. మునిసిపాలిటీ కేంద్రంగా కూడా ఉన్నది. మాగనూరు మక్తల్ పరిసర ప్రాంతాలలో ఇటుక బట్టీల ఫ్యాక్టరీలు అనేకంగా వెలసి ఉన్నాయి. వ్యాపార కేంద్రంగా కూడా దినదిన అభివృద్ధి చెందుతున్నది. ఇన్ని రకాల అర్హత కలిగినటువంటి మక్తల్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాల విభజన సందర్భంగా మక్తల్ జిల్లా కేంద్రంగా ప్రకటించాలని వాణి వినిపించారు. కానీ నెరవేరలేదు. అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని ఉద్యమ నిర్మాణం చేయాల్సిన బాధ్యత ఉందని –మిగతా3లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి

# ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా పంట సాగు

- పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ వజ్రోత్సవ వేడుకలు
- సాగు బడుల సంస్కృతి రైతాంగానికి చేర్చాలి : రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ చైర్మన్ జిల్లెల్ల చిన్నారెడ్డి
- రైతన్నలకు వారధిగా 60 ఏళ్లలో లక్షల మంది ఆకుపచ్చ సైనికులు
- వ్యవసాయ స్టాల్స్‌ను పరిశీలించిన చిన్నారెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్





రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ చిన్నారెడ్డి



రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ చిన్నారెడ్డి

**బిజినపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో పంట సాగు పెరిగిందని ,ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా రాష్ట్రంలో వరి సాగు అవుతుందని రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ చైర్మన్ జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ వజ్రోత్సవ వేడుకలు పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ 1964 ప్రారంభమైన వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 60 ఏళ్లలో లక్షల మంది ఆకుపచ్చ సైనికులు తయారుచేసి రైతన్నలకు వారధిగా నిలిచిందన్నారు. నాటి ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జై జవాన్ జై కిసాన్ నినాదంతో ప్రారంభమైనదే ఈ పుడమి తల్లి పూజాలయము అన్నారు. నాటి నుంచి నేటి వరకు బోధన పరిశోధన విస్తరణ రంగాల్లో వ్యవసాయానికి రైతన్నలకు వారధిగా ముందుకు సాగుతుందని గుర్తు చేశారు. నేడు ప్రపంచంలో వ్యవసాయ విద్యకు ఎంతో డిమాండ్ ఉందని ప్రతి విద్యార్థి వ్యవసాయ రంగంలో రాణించాలన్నారు. ఎంఎస్ స్వామినాథన్ వంటి శాస్త్రవేత్తలు గ్రీన్ రెవల్యూషన్ తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారని పంటసిరుల పరిమితి పెంచి సాగుబడుల సాంస్కృతి రైతులకు అందించేందుకు కృషి చేశారని వివరించారు. పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటులో తోటపల్లి సుబ్రహ్మణ్యం, కూచుకుల్ల హనుమంతు రెడ్డి, సుదర్శన్ రెడ్డిల సేవలు మర్చిపోలేనివని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇక్కడ వ్యవసాయ విద్య నేర్చుకున్న విద్యార్థులకు ఎందరికో ఏఈఓ ఉద్యోగాలు వచ్చాయని, పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం అన్నదాతకు సేవాలయంగా ఎన్నో రకాల సేవలు అందిస్తున్నారని చెప్పారు. దక్షిణ తెలంగాణ సాగుభూములకు అనుకూలంగా పండించే పంటలపై శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి ఎన్నో రకాల విత్తనాలు కనుగొన్నారని, అవి దేశంలో ఎంతో ప్రాచుర్యం పొందాయని చెప్పారు. ఇక్రి సాట్, క్రీడ వంటి సంస్థలతో అనుసంధానంగా పరిశోధనలు జరగాలని ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. కరువు పాలమూరు జిల్లాలో కేఎల్ఐ నెట్టెంపాడు బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు పూర్తి అయ్యాక ఎక్కడ చూసినా బీడు భూములు సాగయ్యాయని దేశానికే అన్నం పెట్టేలా తెలంగాణలో అన్నదాతలు అత్యధికంగా వరి పంట సాగు చేస్తున్నారని ప్రభుత్వం సైతం రుణభారంతో బతుకు బారమైన రైతన్నకు రుణ విముక్తి చేసిందని చెప్పారు. రైతు బాగుంటే రాష్ట్రం పచ్చగా ఉంటుందని విశ్వసించే ఇందిరమ్మ రాజ్యంలో రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడలేదని మరోసారి నిరూపించమన్నారు. త్వరలోనే రైతాంగానికి రైతు భరోసా కల్పిస్తామని, గతంలో ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించింది తమ ప్రభుత్వమేనని ఇచ్చిన మాటగా సన్నబడ్లకు క్వింటాలకు 500 రూపాయలు బోనస్‌గా చెల్లిస్తున్నామని రాష్ట్రంలో లక్షలాదిమంది రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ వ్యవసాయానికి రైతాంగానికి వారధిగా ఉన్న పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం మరిన్ని పంటలపై పరిశోధనలు జరపాలని కోరారు. వ్యవసాయ విద్యాభివృద్ధి కోసం తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానం సేంద్రీయ వ్యవసాయ విధానం నూతన సాంకేతిక వ్యవసాయ విధానాలను అందించి అన్నదాతలకు చేదోడుగా నిలుస్తున్నారని అభినందించారు.

రైతు పంట సాగులో ఖర్చు తగ్గించి నికరాదాయం పెంచే విధంగా పరిశోధనలు జరగాలని కోరారు. ప్రతి గ్రామంలో అభ్యుదయ రైతులను తయారు చేసేందుకు పూర్తిస్థాయిలో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఏడిఆర్ వెంకటయ్య శాస్త్రవేత్తలు వాణిశ్రీ రిటైర్డ్ ఏడీఆర్ లు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి టీవీ కేసింగ్ వెంకటరమణ బోర్డు మెంబర్ సురేందర్ రాజ్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి భరత్ భూషణ్ రామాంజనేయులు పద్మశ్రీ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.


## రైతు సంక్షేమానికి పెద్దపీట

- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబరక్ చెక్కులు పంపిణీ
- రైతులకు రాయితీ స్పింక్లర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో ఆధునీకత మార్పులు నిర్వహించి రైతన్నలు అభివృద్ధి బాటలో నడిచేందుకు అధునాతన పద్ధతిలో వ్యవసాయ సాగు చేసి పంటలను పండించి అభివృద్ధి బాటలో రైతన్న నడవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విద్యా, వైద్యం, రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కల్వకుర్తి పట్టణ, డివిజన్ పరిధిలోని వెల్దండ, చారకొండ మండలాల చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీముబరక్ చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, రాయితీ స్పింకర్లను, యూనిట్లను లబ్ధిదారులకు, రైతులకు ఎమ్మెల్యే అందించారు. అనంతరం తహశీల్దార్ ఇబ్రాహీం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ 2018 సంవత్సరం నుంచి రైతులకు రాయితీ స్పింక్లర్ల పంపిణీని గత ప్రభుత్వం నిర్వహించలేదని, ఒక్క కొత్త రేషన్ కార్డు కానీ, కొత్త పెన్షన్ లు ఇచ్చిన పాపన పోలేదన్నారు. రాష్ట్ర ఖజానాను మొత్తం ఖాళీ చేసి అప్పుల కుప్పగా మార్చిన ఘనత గత ప్రభుత్వ పాలకులకే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తూ సిగ్గు మాలిన ఆరోపణలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. గత ముఖ్యమంత్రి చేసిన అప్పులకు 7 లక్షల కోట్ల పైచిలుకు మిత్తిలు కడుతున్నామన్నారు. ఈ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ప్రపంచ స్థాయిలో ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ చదువుకోవడానికి పాఠశాలను మంజూరయ్యాయని, 100 పడకల ఆసుపత్రి మంజూరైందన్నారు. గతంలో అవకాశం ఉన్న అభివృద్ధి గురించి పట్టించుకోని నాయకులు చాతగాని మాటలు మాట్లాడటం మానుకోవాలని, అభివృద్ధి కోసం సలహాలు సూచనలు ఇవ్వాలి అన్నారు. రైతులకు 80 శాతం రాయితీ స్పింక్లర్లు రైతులకు 1000 యూనిట్లు మంజూరు చేశారని, డివిజన్ పరిధిలోని కల్వకుర్తి పట్టణ, మండలం వెల్దండ చారకొండ మండలాలకు చెందిన 181 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీముబరక్ చెక్కులు, 77 సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదే విధంగా 154 యూనిట్లు రైతులకు రాయితీ స్పింక్లర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సంజీవ్ యాదవ్, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్‌లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పిఎ సిఎస్ డైరెక్టర్ లు, కల్వకుర్తి, వెల్దండ, చారకొండ తహశీల్దార్ లు, హార్టికల్చర్ అధికారిని స్రవంతి, రాయితీ స్పింక్లర్లు డిస్ట్రిబ్యూటర్‌లు రహీమ్, శ్రీధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు, ఆయా మండలాల నాయకులు, లబ్ధిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు స్పింక్లర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

## ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

**గద్వాల, డిసెంబరు 13 ప్రభాతవార్త :** అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ వినియోగం,సర్వే నిర్వహణపై పి.పి.టి ప్రెజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లులేని నిరుపేదలకు నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇళ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లకోసం 1,46, 832 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 5,663 దరఖాస్తుల సర్వే పూర్తి చేశామని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి 500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్ ను, నాలుగురు సర్వేయర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించడం జరిగిందన్నారు. మండలానికి సంబంధించి సర్వే పర్యవేక్షించడానికి ఎంపీడీఓను నోడల్ అధికారిగా నియమించామని వివరించారు. ప్రతిరోజూ 30దరఖాస్తులు అధికారులు పూర్తి చేయాలని, సర్వేయర్ ప్రతిరోజూ చేసిన దరఖాస్తుల సంఖ్యను గ్రామపంచాయతీ స్థాయిలో నివేదించాల్సి ఉంటుంది. ఈప్రక్రియను ఎంపీడీవో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్‌లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలన్నారు. సర్వే దరఖాస్తులపై ఏవైనా సందేహాలు ఉంటే, సమాచారాన్ని సేవ్ చేసి, ఆ సందేహాలు పూర్తిగా పరిష్కరించిన తర్వాత మాత్రమే దరఖాస్తును యాప్‌లో అప్ లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సందేహాలు నివృత్తి చేసేందుకు మండల, జిల్లా స్థాయిలో గ్రీవెన్స్ – మిగతా3లో..



సమావేశంలో మాట్లాడుతున్న
కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్‌లు, సీఈఓ కాంతమ్మ


### మహిళల ఆశీర్వాదంతోనే

## అధికారంలోకి

**మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ**



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో డిసెంబర్ 13 ప్రభాతవార్త :** మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్, హన్వాడ మండలానికి చెందిన 110 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ మహిళల యొక్క ఆశీర్వాదం తోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిందని, అందుకే మహిళల సంక్షేమానికి అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఇప్పటివరకు ఒక కోటి ముప్పై ఒక్క లక్ష ప్రయాణాలను మా ఆడబిడ్డలు చేశారని అన్నారు. అంతే కాకుండా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశామని, ఇందిరమ్మ ఇండ్లు కూడా మహిళల పేరున – మిగతా3లో..

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

**చిన్న రాజమూర్ జాతరపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర,డిసెంబరు 13 ప్రభాతవార్త :** ఇలవేల్పు దైవం చిన్న రాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవరకద్రలో శుక్రవారం అన్ని శాఖల అధికారులు, నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. భక్తులకు – మిగతా3లో..

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

**ఆత్మకూరు డిసెంబరు13 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో పది లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసిరోడ్డు నిర్మాణపనులకు శుక్రవారం రోజు ఆత్మకూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీమండల అధ్యక్షులు రహమతుల్లా మఖ్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్‌అధ్యక్షులు తులసిరాజు యాదవ్ తదితరులు భూమి పూజ నిర్వహించారు. గ్రామంలోని పంచాయతీ భవనకార్యాలయం నుండి రాములు ఇంటివరకు 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు భూమి పూజ నిర్వహించినట్లుగా వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ గ్రామ గ్రామానికి సిసి రోడ్డు నిర్మాణాలను చేపట్టేందుకు కృత నిశ్చయం తో పని చేస్తున్నామని ఎంపీ నిధులతో చేపట్టిన 10 లక్షల రూపాయల పనులను 15 రోజుల్లోగా పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే అధికారులను ఆదేశించినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఏఈ మాజీ సర్పంచ్ మచ్చేందర్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు మనివర్ధన్ రెడ్డి కాజన్న సత్యన్నా హుజూర్ తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వివరాల సేకరణ

**కొత్తకోట డిసెంబరు 13 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమం కొత్తకోట మండలంలో జోరుగా కొనసాగుతుంది. శుక్రవారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో ఎంపీఓ సుదర్శన్ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఇండ్లు ఎన్ని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో సరికొత్త యాప్ అందుబాటులోకి తెచ్చారని ప్రజాపాలన దరఖాస్తులో ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. కుటుంబనేపథ్యంలో, ఆస్తి, ప్రస్తుత జీవన పరిణామాలు అన్నిటిని అడిగి తెలుసుకున్నారు. కొత్తకోట మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారని న్యాయబద్దంగా సరైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీఓ సుదర్శన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కానాయపల్లి గ్రామ కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల సర్వేను నిర్వహిస్తున్న అధికారులు

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు పిఆర్‌టియు మద్దతు

**కృష్ణ, డిసెంబరు 13 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా గత 5రోజుల నుండి తమ న్యాయపరమైన సమస్యల సాధనకై సమ్మెలో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల పక్షాన పూర్తి పిఆర్‌టియు టిఎస్ మద్దతు తెలిపింది. ఉద్యోగుల సమస్యల సాధనలో పిఆర్‌టియు టిఎస్ సంఘం ఎల్లవేళలా అండగా ఉండి, భవిష్యత్తు కార్యచరణకు కూడా మా మద్దతు ఉంటుందని, ఇట్టి సమ్మెవిషయాన్ని మండలశాఖ పక్షాన పిఆర్‌టియుటిఎస్ నారాయణపేట జిల్లా శాఖకు, రాష్ట్రశాఖకు విన్నవించి, సంఘ పరంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి పరిష్కారమార్గాలు చూడాలని తెలియజేస్తామని సంఘం అధ్యక్షులు దండు శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దండు శేఖర్, గౌరవ అధ్యక్షులు ఎన్ శివరాజ్, ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ అజయ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్ అన్నారు.

## రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**జిల్లా సంస్థాగత ఎన్నికల ఇంచార్జి రామచంద్రారెడ్డి**

**నారాయణపేట టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో బిజెపి సంస్థాగతం ఎన్నికలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలనీ జిల్లా ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం నారాయణపేట జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో ఇంచార్జి రామచంద్రారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రతంగ్ పాండు రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే బూత్ కమిటీలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. బూత్ కమిటీల ఎన్నికలో వెనుకబడ్డారని నాయకులకు అక్షింతలు వేశారు. ఇకనైనా వెంటనే బూత్ కమిటీలు అన్ని గ్రామాలు, పట్టణాల్లో పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 19న మండల, పట్టణ కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఈ నెల చివరిలో జిల్లా కమిటీని ఎన్నుకోవడం పూర్తి చేయాల్సి ఉందన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గోవర్ధన్ గౌడ్, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, సిద్ది వెంకట్ రాములు, రఘువీర్ ,నందు నామాజీ, లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, సైదప్ప, అపిరెడ్డిపల్లి రాము, పాండు, కౌన్సిలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## 108 వాహనంలో ప్రసవం

**వెల్దండ, డిసెంబరు 13 ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన 108 వాహనం వెల్దండ మండలానికి కేటాయించగా ఈ వాహనం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయి. చతీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన మనోజ్ సంతోషి దంపతులు బతుకుదెరువు కోసం మండలంలోని చెర్కూరు గేటు సమీపంలో కూలి పనులకు వచ్చారు. సంతోషి నిండు గర్భిని పురిటి నొప్పులతో బాధపడుతుండగా సంతోషి భర్త 108కు సమాచారం అందించగా వెల్దండకు కేటాయించిన 108 వాహనం వారి ఉండే స్థలానికి సమయానికి చేరుకొని ఆస్పత్రికి తరలిస్తుండగా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చే లోపే మార్గమధ్యలో వాహనంలోనే సంతోషి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని సిబ్బంది ఇమ్రాన్ రవి తెలిపారు. వైద్యులు 108 సిబ్బంది సేవలను అభినందించారు.


## కోయిలకొండ వాసికి జ్యోతిష్య శిరోమణి పురస్కారం

**కోయిలకొండ, డిసెంబరు13 ప్రభాతవార్త:** కోయిలకొండ మండల కేంద్రహానికి చెందిన అరుణ్ సూర్య డబ్బా(డబ్బా ఆంజనేయులు)కి టీటీడీ మహతి ఆడిటోరియం విభాగంలో జ్యోతిష్య శిరోమణి అవార్డు రావడం పట్ల కోయిలకొండ గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణయ్య అభినందనలు తెలిపారు. టీటీడీ మహతి ఆడిటోరియం విభాగంలో టీటీడీ 26వ తరం వంశీయులు రంగాచారి, ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రాలజీ వ్యవస్థాపకులు డా. నరసింహస్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిష్య పురస్కార అవార్డు వేడుకలలో భాగంగా మన కోయిలకొండ మండల కేంద్రానికి చెందిన అరుణ్ సూర్య డబ్బా జ్యోతిష్య న్యూమరాలజీ రంగంలో సేవానందిస్తున్న ఆయనకి జ్యోతిష్య శిరోమణి అవార్డు రావడం పట్ల గ్రామస్తులు శ్రేయోభిలాషులు,




## ఇందిరమ్మ యాప్‌లో లబ్ధిదారుల నమోదు

**చిన్నచింతకుంట, డిసెంబరు13 ప్రభాతవార్త:** ఎన్నికలసమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను ఇంటింటికి వెళ్లి గ్రామ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు నమోదు ప్రక్రియను చేపడుతున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో ఇందిరమ్మ ఇండ్లయాప్‌లో లబ్ధిదారులు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తు ఆధారంగా ఇండ్లు లేని ,అద్దె ఇంట్లో ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారిని ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఎస్ వెంకటేష్, ఎస్ శేఖర్, ఎండి గౌస్, కుండ గోకరి స్వప్న, కురువ జయమ్మ లు ఉన్నారు.



## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**కల్వకుర్తి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో యెన్నమ్స్ ఆసుపత్రి కల్వకుర్తి, వెల్దండ డాక్టర్ యెన్నం హరికాంత్ రెడ్డి డాక్టర్ మానసారెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బృందం డాక్టర్ శ్రీనివాసులు, యెన్నం అంజన్ రెడ్డి, ముఖిబ్ ల్యాబ్ టెక్నీషియన్ సంఘం శ్రీను, గ్రామస్తులు తాళ్ల సురేష్ గౌడ్, సిహెచ్ నరసింహ, సాకలి సత్యనారాయణ, పెంటయ్య గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

# గత ప్రభుత్వ విధ్వాంసాన్ని చక్కదిద్దుకుంటున్నాం

### లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర, డిసెంబరు 13 ప్రభాతవార్త :** గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుకుంటున్నామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర లో శుక్రవారం దేవరకద్ర , కౌకుంట్ల మండలాల లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినప్పటికీ ప్రజాపాలన సజావుగా అందించాలన్న ఉద్దేశంతో ఆ విధ్వంసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చక్కబెట్టుకుంటుందన్నారు. నెలకు 6000 కోట్ల వడ్డీ కట్టుకుంటూ ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 లకే గ్యాస్ సిలిండర్, రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తదితర హామీలు నెరవేర్చామన్నారు. రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. త్వరలో రైతు భరోసా వేస్తామన్నారు. వరి ధాన్యం కోతలు మొదలుకాకముందే రైతుల సౌకర్యార్థం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రూ.500 బోనస్ సైతం రెండు రోజుల్లో రైతుల అకౌంట్లలలో వేయడం జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పారదర్శకంగా పార్టీల కతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అడ్డగోలు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజస మని ఆయన అన్నారు. అట్టి ఆరోపణలను ప్రజలే మరోసారి తిప్పి కొట్టి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర, కౌకుంట్ల, మండలాలు చెందిన లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, చెక్కులను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. దేవరకద్రకు వచ్చిన ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ కృష్ణయ్య, టిపిసిసి ఆర్గనైజర్ కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర, కాకుంట్ల కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఫారుక్ అలీ, నాయకులు హనుమంత్ రెడ్డి, కౌకుంట్ల కిషన్ రావు, గోవర్ధన్ రెడ్డి, రాంపండు, జవహర్, చిన్నరాజమూర్ గోపాల్, గౌని రాము, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

## ప్రధాని మోడీ, ఎంపీ డీకే అరుణ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**కొత్తకోట డిసెంబరు 13 ప్రభాతవార్త :** కొత్తకోట పురపాలక సంఘానికి అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ ఫర్మెషన్) పథకం కింద 14 కోట్ల 83 లక్షల రూపాయల నిధులు విడుదల చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పార్లమెంట్ సభ్యులు డి. కె. అరుణమ్మ చిత్రపటాలకు కొత్తకోట పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ భరత్ భూషణ్ మాట్లాడుతూ మొత్తం 14 కోట్ల 83 లక్షలకు గాను కేంద్ర ప్రభుత్వం వాటా 8 కోట్ల 40 లక్షలు, కొత్తగా ఏర్పడ్డ కొత్తకోట పురపాలక సంఘానికి 15వ ఫైనాన్సు కింద, 16వ ఫైనాన్సు కింద ఇప్పటికే దాదాపు 30 కోట్ల పైచిలుకు నిధులు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. కొత్తకోట పురపాలక సంఘంలో ఇప్పటివరకు అయిన పనులలో సింహభాగం కేంద్ర ప్రభుత్వ నిధులే అని అన్నారు. పట్టణంలో స్మశాన వాటికల (హిందూ స్మశాన వాటిక, దళిత, దళిత క్రైస్తవ స్మశాన వాటిక ల ప్రహరీ గోడల) నిర్మాణ పనులకు, బాలుర ఉన్నత పాఠశాల నిర్మాణానికి, మార్కెట్ యార్డ్ నిర్మాణానికి పట్టణంలోని వివిధ వార్డులలో వేసిన సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలకు సింహభాగం కేంద్ర ప్రభుత్వ నిధులే అని అన్నారు.

**పనులను తక్షణమే ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి**

గత సంవత్సరం చివరలో విడుదలైన ఈ నిధులను గత అధికార బి.ఆర్.ఎస్. పార్టీ పనులను ప్రారంభించకుండా తాత్సారం చేసిందని గుర్తు చేస్తూ మంజూరైనా నిధుల ద్వారా పనులు ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ అడుగుజాడల్లోనే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ టీ.యు.ఎఫ్.ఐ.డి.సి. కింద పట్టణానికి మంజూరి అయిన సి.సి. రోడ్లను, బీటీ రోడ్లను చేయకుండా అనాధికారికంగా స్థానిక ఎమ్మెల్యే ఫత్వా జారీ చేసినట్టు తెలిసిందని అన్నారు. కొత్తకోట పురపాలక సంఘానికి లోగడ టియుఎఫ్ఐడిసి నిధుల కింద మంజూరి అయిన పనులను తక్షణమే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనియెడల భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉద్యమానికి తెర లేపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సబిరెడ్డి వెంకట్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ నవీన్ కుమార్ రెడ్డి, వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, ఆర్మీ బాలస్వామి, రాజారామ్ యాదవ్, స్టార్ బాలు, ఆవుల రాఘవేందర్ గౌడ్, వెంకటేష్ యాదవ్, ఏలియా, సురేష్ గౌడ్ నందిమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

## రోడ్డు బాధితుల సమక్షంలో చర్చ చేద్దాం రండి

### మున్సిపల్ పాలకవర్గాన్ని చర్చకు ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు డిసెంబరు 13 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పెబ్బేరు వనపర్తి రోడ్డు బాధితుల సమస్య ఇరు పార్టీల మధ్య రచ్చ కొనసాగుతుంది. గత రెండు సంవత్సరాలు నుంచి పెబ్బేరు నుంచి వనపర్తి పోయే రోడ్డు గుంతల మయంగా ఆ రోడ్ల ప్రయాణించే వాహనదారులు చాలామంది కింద పడ్డారు, ఇబ్బందిగా మారిన రహదారి. వచ్చిన పనులు ఆలస్యం చేయడం వల్ల వెనక్కి వెళ్లిపోయాయని ఆ పనులను మా ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషి వల్ల తిరిగి తీసుకురావడం జరుగుతుందని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. ఆ పనులు ఎవరివల్ల లేట్ అయ్యాయో వనపర్తి రోడ్డు బాధితుల సమక్షంలో చర్చకు మేము సిద్ధమేనని మీరు సిద్ధంగా ఉంటే తెలియజేయండి రోడ్డు బాధితుల సమక్షంలో వనపర్తి రోడ్ లోనే కూర్చొని చర్చించుకుందాం అని వారు హెచ్చరించారు. వనపర్తి రోడ్డు విషయంలో బిల్లులు వెనక్కి వెళ్లడం వల్ల బడ్జెట్ ఇబ్బంది వల్ల పనులు ఆగిపోయాయని త్వరలోనే రోడ్డు గాని, డ్రైనేజీ ,కరెంట్ పోల్స్ షిఫ్టింగ్, సెంట్రల్ లైటింగ్, త్వరలో మా ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషితో పూర్తి చేస్తామని బాధితులకు కూడా ఇళ్ల స్థలాలు త్వరలో ఇస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్ ,నాయకులు గంధం రాజశేఖర్, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి రంజిత్ శివకుమార్ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## అందుబాటులో అంబులెన్స్‌లను ఉంచాలంటూ బిజెపి ధర్నా

**చిన్నచింతకుంట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు నంబి రాజు కురువ రమేష్ లు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గత 40 రోజుల నుండి 108,102 అంబులెన్సులు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. ప్రమాదవశాత్తు ఎవరికైనా ఏదైనా ప్రమాదం జరిగితే మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను జిల్లా కేంద్రాలకు తరలించడానికి ఎన్నో వ్యయప్రయాసలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 108 104 అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని ఎన్నిమార్లు ఉన్నత అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీంతో స్పందించిన డాక్టర్ శిరీష ఉన్నత అధికారులతో మాట్లాడి అంబులెన్స్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దాసరి చంద్రుడు, ఎర్ర వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, నరేందర్ జి నాగన్న, హనుమంతు, ఎల్. రవి, వెంకటేష్, మాసన్న, శంకర్, బోయ చంద్రన్న, గొల్ల శ్రీనివాసులు, ఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రి ఎదుట ధర్నా చేపడుతున్న బిజెపి నేతలు

## చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- ధ్వజారోహణం పూజతో ఉత్సవాలకు శ్రీకారం
- అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు
- సాంప్రదాయరీతిలో పూజలు

**దేవరకద్ర, డిసెంబరు 13 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవ రకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మో త్సవాలు శుక్రవారం అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే స్వామి వారి సన్నిధిలో ధ్వజారోహణం పూజా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ముందున్న ధ్వజస్థంభం వద్ద ఈ పూజా కార్యక్రమాన్ని ప్రత్యేక పూజల అనంతరం నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అలాగే పంచామృతాభిషేకం, అలంకరణ, పవమాన హోమం, హంసవాహనసేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాలనుండి దేవస్థానానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్ ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. దేవరకద్ర మండలంలోని చిన్న రాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి వారిని భక్తులు తమ ఇలవేల్పు దైవంగా కొలుస్తారు. అంతటి విశిష్టత గల స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 17 వరకు జరుగనున్నాయి. ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన స్వామి వారి రథోత్సవాన్ని ఈ నెల 15న రాత్రి నిర్వహించనున్నారు.





చిన్నరాజమూర్‌లో ధ్వజారోహణం పూజ చేస్తున్న అర్చకులు

**ఘనంగా శ్రీనివాసకళ్యాణం..**

దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా స్వామి వారి శ్రీనివాసకళ్యాణం పూజా కార్యక్రమాన్ని కన్నులపండువలా నిర్వహించారు. పల్లకిసేవ తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్, వంశపారంపర్య ధర్మకర్త రాఘవేంద్రాచారి, ఈఓ. కవితలతో పాటు పురోహితులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు ప్రభోత్సవం....**

దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా స్వామి వారి సన్నిధిలో శనివారం స్వామి వారి ప్రభోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రభవాహనంపై ఊరేగిస్తారు. అలాగే పంచామృతాభిషేకం, అలంకరణ, అశ్వవాహనసేవ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

**జిల్లా ప్రోగ్రాం అధికారి ఝాన్సీ**

**పానగల్ డిసెంబరు 13 ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా ప్రోగ్రాం అధికారి ఝాన్సీ(ఎంహెచ్ఎన్) సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈడిడి క్యాలెండర్, గర్భవతుల నమోదు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో ఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటూ ఆరోగ్య సిబ్బందికి వివరాలు అందించాలన్నారు. ఆమె వెంట మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారి లారెన్స్ , నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల అహ్వానపత్రం అందజేత

**దేవరకద్ర, డిసెంబరు13 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం బిజెపి దేవరకద్రనియోజకవర్గ ఇంచార్జి కొండప్రశాంత్‌రెడ్డికి చిన్న రాజమూర్ శ్రీఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల అహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్, వంశపారంపర్య ధర్మకర్త రాఘవేంద్రాచారి. పురోహితులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ ఉపాధ్యక్షుడ్ని సన్మానించిన గౌని బ్రదర్స్



**పెబ్బేరు డిసెంబరు 13 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఈగ సంజీవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసిన పెబ్బేర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ రంగారెడ్డి, మాస్టర్ మైండ్ చైర్మన్ లావణ్య, కో ఆప్షన్ నెంబర్ ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**దేవరకద్ర, డిసెంబరు 13 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం బస్వాయ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ప్రజా సంక్షేమపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు గోవర్ధన్‌తో పాటు ఆగ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్రోణ దత్తకు ఘన సన్మానం

**మహబూబ్‌నగర్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** జాతీయస్థాయి బాస్కెట్ బాల్ క్రీడాకారుడు ద్రోణ దత్తకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో నిర్వహించిన 68వ జాతీయ స్థాయి అండర్ 17 బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొన్న ద్రోణా దత్తకు శుక్రవారం తక్షశిల పాఠశాలలో మెమెంటో శాలు వాతో ఏజిఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మనోహర్ ఆయనను సన్మానించారు. జాతీయస్థాయి పోటీలలో మరిన్ని శిఖరాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులను గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**అందించిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు**



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బొందల అలివేల ఆకస్మాతుగా మృతి చెందారు. మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి గ్రామ నాయకుల ద్వారా మృతురాలి కూతురు శిరీషకు ఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని, అన్ని విధాలుగా ఆధుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్, నాయకులు పెరుమాల్ల శ్రీశైలం, కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ భీరయ్య, డొక్కా జంగయ్య, డొక్కా బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

- జిల్లాలోని గ్రూప్-2 పరీక్షకు 32 కేంద్రాల్లో 9731 మంది అభ్యర్థులు
- పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేత
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** జిల్లాలో గ్రూప్-2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, రీజినల్ కోఆర్డినేటర్ మధుసూదన్ శర్మ, నాగర్‌కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు కలిసి గ్రూప్-2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధా నంపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్‌లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ (783) గ్రూప్-2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ 4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (9731) మంది అభ్యర్థులు (32) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (16), డిపార్ట్మెంటల్ అధికారులు (16), అబ్జర్వర్‌లు (16), ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు (5), బయోమెట్రిక్ అధికారులు (44), ఐడెంటిఫికేషన్ అధికారులు (58), ఐదు రూట్లలో 05 లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్‌పై ఇన్విజిలేటర్‌లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్‌లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులులేకుండా నమోదు చేసేలా చూడాలనితెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది తప్ప మరెవరిని పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని, పరీక్ష కేంద్రాలకు 3 కిలోమీటర్ల పరిధిలో జిరాక్స్ మిషన్ కలిగి ఉన్న ప్రతి సెంటర్ను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌళిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా నిర్వహించాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు. పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ అమలు లో ఉంటుందని తెలిపినారు, చీఫ్ సూపర్డెంట్లు ఇన్విజిలేటర్ లతో సమావేశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్ లలో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని, అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీ కార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్ లలో మాత్రమే ప్రశ్న పత్రాలు, ఓఎంఆర్ పత్రాలను తీసుకొని వెళ్ళాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రూట్ అధికారులు, అబ్జర్వర్‌లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు, అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్‌ను ఏ4 సైజ్ పేపర్ లో ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజాపాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్టేతో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్‌లో పొందు పరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామనిస్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బంది ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు బయోమెట్రిక్ విధానంపై అధికారులు, ఇన్విజిలేటర్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్‌కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9392577336 నంబరులో సంప్రదించి, వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, హాజరైన ఇన్విజిలేటర్లు, అధికారులు

## జిల్లా బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి కైవసం

**ఉప్పునుంతల, డిసెంబరు 13 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో బాల వైజ్ఞానిక ప్రదర్శనలో గత మూడు రోజుల నుంచి నిర్వహించిన ప్రదర్శనలో బల్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి సీనియర్ విభాగంలో మొదటి స్థానం అందుకొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం నరేందర్ రెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో జరిగిన బాల వైజ్ఞానిక ప్రదర్శనలో రవాణా అంశంపై నిర్వహించిన పోటీలో సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ చేతుల మీదుగా బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందుకోవడం పట్ల ఆ పాఠశాల హెచ్ఎంతో పాటు గైడ్ టీచర్ సీతారాం, పాఠశాల ఉపాధ్యాయులు కొత్త శ్రీధర్‌రావు, పాండు, హరియా ప్రత్యేకంగా అభినందించారు.



## విద్యార్థులకు ఆంగ్ల పదజాలంపై పరీక్షలు

**ఖిల్లాఘణపురం డిసెంబరు 13 ప్రభాతవార్త:** క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలో నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆంగ్ల పదజాలంపై పరీక్షలు నిర్వ హించడం జరిగిందని మండల క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు ఎం వి విశ్వనాథం అన్నారు. మండలంలోని అన్ని హై స్కూల్ లతోపాటు మోడల్ పాఠశాల కేజీబీవీ విద్యార్థులు 90 మంది పాల్గొ న్నారని ఆయన చెప్పారు. ఇప్పటివరకు దాదాపు 16 వేల మంది విద్యార్థులకు డిక్షనరీలు అందజే యడం జరిగిందని చెప్పారు. మండల విద్యాధికారి జయశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ఆంగ్ల పదజా లంలో నైపుణ్యం సాధించిన 14 మంది విద్యార్థులకు రిపీడెక్స్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్ ఏఎస్ రెడ్డి స్పోకెన్ బుక్స్, మిగతా విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఉన్నత పాఠశాలల కాళిదాసు, మునవర్ సుల్తానా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమాదేవి క్లబ్ కోశాధికారి రాఘవేందర్ పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో విద్యుత్ లైన్‌మెన్ మృతి

**అయిజ డిసెంబరు 13 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో విద్యుత్ శాఖ కాంట్రాక్టు ఉద్యోగి లైన్మెన్ కృష్ణయ్య మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణయ్య విధి నిర్వహణలో భాగంగా పట్టణంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తు అంబేద్కర్ విగ్రహం సమీపంలో అదుపుతప్పి ఆర్టీసీ బస్సు వెనుక టైరు కింద పడ్డట్టు తెలిపారు. ప్రమాదంలో ఆయన కాలుకు పూర్తిగా నుజ్జును ఉజ్జయింది. దీంతో ఆయన పరిస్థితి విషమించడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్టు వారు తెలిపారు. ఆకస్మికంగా రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు పట్టణవాసులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా ఉండి విజయం సాధించాలి

### బిజెపి జిల్లా సంస్థ గత ఎన్నికల అధికారి రాజేందర్ రెడ్డి

**ఖిల్లాఘణపురం డిసెంబరు 13 ప్రభాతవార్త:** బిజెపి నాయకులందరూ కలిసికట్టుగా ఉండి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని జిల్లా బిజెపి సంస్థ గత ఎన్నికల అధికారి రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బూత్ లెవెల్ అధ్యక్షులు బెస్త శివకుమార్ ఇంట్లో బూత్‌కమిటీలు, క్రియాశీల సభ్యత్వాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలం చెందిందని రాబోయే రోజుల్లో బిజెపి పార్టీకి పట్టం కట్టడానికి తెలంగాణ ప్రజలు ముందుంటారని బిజెపి శ్రేణులు అంద రూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ సంస్థాగత ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మండల ఎన్నికల సంఘం అధికారి శ్రీనివాస్ గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్ ,ఎస్టీ మోర్చా అధ్యక్షులు రవినాయక్ ,జిల్లా పంచాయతీ సెల్ కన్వీనర్ విక్రమ్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఓబీసీ జిల్లా కార్యదర్శి ఆశన్న, సత్యనారాయణ, యువ మోర్చా మండల అధ్యక్షులు గోపి, ముదిరాజ్ రామ్ చందర్, ఈశ్వరయ్య, శివ, రాజు, రామస్వామి పాల్గొన్నారు,



## రైతు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


**కొత్తకోట డిసెంబరు 13 ప్రభాతవార్త :** రైతు అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట మండల కేంద్రంలో ఆర్కే ఫంక్షన్ హాల్లో వేముల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యులు జి మధుసూదన్‌రెడ్డి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వచ్చే ఏడాది కల్లా 5000ఎకరాలలో నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగులోనికి తీసుకొచ్చే లక్ష్యం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు స్ప్రింక్లర్ ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ప్రశాంత్, గొల్ల బాబు, వేముల శ్రీనివాస్ రెడ్డి, బోయెజ్, కృష్ణారెడ్డి, రైతులు పిమోహన్ రెడ్డి, బోయ బుచ్చన్న, మాదన్న నాయుడు, రామచంద్రారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి వివిధ గ్రామాల నుంచి ఆయిల్ ఫామ్ సాగు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ మంత్రి

**పెబ్బేరు డిసెంబరు 13 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని విలేఖరుల కాలనీలో గృహప్రవేశం చేసిన మోహనాచారి సత్యవార్త విలేఖరి గృహప్రవేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అనంతరం విలేకర్ల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాలనీ డెవలప్మెంట్ కూడా తన సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి వారితో పాటు భోజనం చేశారు. అలాగే పార్వతి మహేందర్ పిలుపు మేరకు షాప్ ఓపెనింగ్ లో పాల్గొనిషాప్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గురుస్వాములు ఎల్లయ్య, బాలవర్ధన్ ఆది వారం అయ్యప్ప స్వామిఆలయంలో నిర్వహించే పడిపూజ కార్యక్రమానికి రావాలని వారు కోరారు. ఆయన వెంట మండల టౌన్ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మెన్ కర్రెస్వామి, సింగల్ విండో చైర్మెన్ జగన్నాథం నాయుడు ,కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, ఎల్లయ్య ,పార్వతి, నాయకులు పెద్దింటి వెంకటేష్ విశ్వరూపం శంకర్ నాయుడు మధు సత్యం సోషల్ మీడియా ఉమ్మడి మండల కన్వీనర్ వడ్డె రమేష్, శివశంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శ


**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం ముగిసింది. ఈ ప్రదర్శనలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. సమాచారం, కమ్యూనికేషన్ టెక్నాలజీలో పురోగతి, పర్యావరణ హితమైన పదార్థాలు, ఆరోగ్యం, పరిశుభ్రత, రవాణా, చారిత్రాత్మకాభివృద్ధి, మన కోసం గణితం తదితర అంశాలపై విద్యార్థుల ప్రాజెక్టులు తయారు చేశారు. జిల్లాలోని పలు పాఠశాలల నుంచి 512 సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. చదువుతో పాటు నూతన ఆవిష్కరణలు చేయడంవల్ల ఎందరో శాస్త్రవేత్తలు పుట్టుకొస్తారని డీఈఓ అన్నారు. 3 రోజులపాటు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను 10వేల మంది విద్యార్థులు వివిధ ప్రదర్శనలను తిలకించినట్లు తెలిపారు. ఈ నెల చివరి వారంలో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఉత్తమంగా ప్రదర్శించి నేడు ఎంపిక చేసిన 26 ప్రదర్శనలతో విద్యార్థులు హాజరుకానున్నారని డీఈఓ తెలిపారు. బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25 పోటీలు 7 జూనియర్ విభాగం. 7 సీనియర్ విభాగం సైన్స్‌సెమినార్ 01 టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, 01 16 ప్రదర్శనలు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాయని తెలిపారు. అదే విధంగా ఇన్‌స్పైర్ మానక్ అవార్డులు 10 ప్రదర్శనలు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాయని, మొత్తం 26 ప్రదర్శనలను జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావాలని డీఈఓ తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేసిన జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావును సైన్స్ ఉపాధ్యాయులు, 16కమిటీల సభ్యులను, అభినందించారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్ జ్ఞాపికను అందజేసి అభినందించారు. వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన జిల్లా ఉపాధ్యాయ సంఘాల నాయకులను అభినందించారు. అంతకుముందు డీఈఓ రమేష్ కుమార్ ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రాజశేఖర్ రావు, ఏసీ రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, కార్యాలయ సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, షర్ఫుద్దీన్, నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, శోభారాణి, కార్యాలయపర్యవేక్షకులు నాగేందర్, వెంకటేశ్వర్లు సైన్స్ ఉపాధ్యాయులు, వివిధ కమిటీల కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయ సంఘాలు, నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..





ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి మెమెంటోలను బహుకరిస్తున్న డీఈఓ

## సిపిఎం మహాసభలను జయప్రదం చేయండి



మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**కొల్లాపూర్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** మండల పరిధిలో ముక్కిడి గుండం, గమ్యా నాయక్ తండా, ముల్ల చింతలపల్లి గ్రామాలలో సిపిఎం జిల్లా మహాసభల పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి. బాల పీరు గేమ్యా నాయక్ తాండ శాఖ కార్యదర్శి బాలు నాయక్ మాట్లాడుతూ డిసెంబర్ 14, 15 తేదీల్లో అచ్చంపేటలో సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు జరగనున్నాయని, ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల పాటుగా చేసిన పోరాటాలను సమీక్షించి భవిష్యత్తు పోరాటాలను రూపొందించనున్నారు. ఈ ప్రాంతంలో ఫారెస్ట్ భూముల సాధన కోసం గిరిజన ఆదివాసుల కోసం అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. ఈ మహాసభలో ఈ ప్రాంత సమస్యల పైన చర్చించనున్నట్లు వారన్నారు. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బి వి రాఘవులు, గోరంటి ఎంకన్న, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు హాజరవుతున్నారు. కావున ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు శివకుమార్, గోపాల్, గోవిందువెంకటస్వామి బాలయ్య, చెన్నయ్య, బాలయ్య, ఈశ్వరమ్మ, అలివేల, పరమేష్, రాముడు, రాజు, ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన వాల్మీకి నాయకులు

**చిన్నంబావి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** చిన్నంబావి మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జగన్ మోహన్‌ని చిన్నంబావి మండల వాల్మీకి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అలాగే మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్సై జగన్మోహన్‌కు స్వాగతం పలికి శాలువాతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, చిన్నంబావి మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు గుజ్జుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు జుర్రు పరుశురాముడు, శివ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. చిన్నంబావి మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, మరియు వాల్మీకి నాయకులు సుధాకర్ నాయుడు రామకృష్ణ, ఉమేష్ నాయుడు, రాజకుమార్, జైవీకే నాయుడు, స్వామి నాయుడు, సత్యనారాయణ, రాము, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైని సన్మానిస్తున్న వాల్మీకి నాయకులు

## విద్యార్థుల ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

**మక్తల్ టౌన్, డిసెంబరు13 ప్రభాతవార్త:** విద్యార్థుల ఆహార భద్రతపై అధికారులు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ప్రతి రోజు విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో ఫుడ్ కమిషన్ సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, రంగినేని శారద, ఎంభారతి, బిజ్యోతి నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలోని గుడిగండ్ల, జక్లేర్, మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అలాగే వంటగది, వంటకు నియోగించే బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను పరిశీలించారు. వంటకు వినియోగించే నీటిని పరిశీలించి, నీళ్ల ట్యాంకును క్రమంతప్పకుండా శుభ్రం చేయించాలన్నారు. పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులను వారు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులు తిని రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని హెచ్ఎంను ఆదేశించారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని తెలిపారు. తర్వాత ఎల్లమ్మ కుంట లోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి తెలుసుకున్నారు. సిడిపివోలు క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి కేంద్రాల పనితీరును, పిల్లల ఆరోగ్యాన్నిమెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరగా కమిషన్ బృందం మక్తల్ గంజి రోడ్ లోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ ను, దుకాణంలో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. అంతోదయ కార్డులు ఎన్ని ఉన్నాయని డీలర్ ను అడిగి తెలుసుకున్నారు.

## విజేతలకు బహుమతుల అందజేత

**ధన్వాడ, డిసెంబరు 13 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడాల్లో రాణించాలని ఎమ్మెల్యే బిట్టేం పర్ణికరెడ్డి వ్యక్తిగత సహాయకులు చిట్టేం మాదవరెడ్డి అన్నారు. ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. చిట్టెం మాదవరెడ్డితో పాటుగా ఎంపీడీఓ సాయి ప్రకాష్, తహసీల్దార్ సించుజ, ఎంఈఓ గాయత్రిలు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం క్రీడాలకు అధిక ప్రాదన్యత ఇస్తుందని, అందుకు విద్యార్థులు సద్వినియోగం చేసుకోని జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు నరసింహ్మాచారి, రామకృష్ణ, శ్రీనివాసర్ సాగర్ కేంచ బాల్రాజు పీఈటీలు అనంతసేన, రాంమోహన్ గౌడ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మక్తల్ రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు కోసం ఉద్యమంలో నేను ముందుంటా : ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి భాగం..

భావిస్తున్నాము. మక్తల్ రెవెన్యూ డివిజన్ సాధించకపోతే శాసనసభ్యులుగా గెలిచి కూడా లాభంలేదని అన్నారు. అఖిలపక్షం రెవిన్యూ డివిజన్ సాధన కోసం ఏ కార్యక్రమం తీసుకున్న నేను ముందుంటా అని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటించడానికి సుముఖంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవ డానికి అఖిలపక్షాన్ని తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, బోయరవి, సూరయ్య గౌడ్, కట్టా సురేష్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, రాజుల ఆశి రెడ్డి, చిన్న అనుమంతు, రాజేష్ గౌడ్, కౌన్సిలర్ అన్వర్, విష్ణువర్ధన్ రెడ్డి, చిట్యాల జుబెర్, బి.ఎన్ నాయుడు, బిజెపి నాయకులు బలరాం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున్, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం కృష్ణ జిల్లా నాయకులు ఏ సలీం, ఎస్ కిరణ్, సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు, సిపిఐఎం నాయకులు గోవిందరాజ్, పుంజనూరు ఆంజనేయులు బీఎస్పీ నాయకులుసురేష్, నరసింహ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి రఘు ప్రసన్న బట్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు పృథ్వీరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు జీనుగరాల నాగేష్, టీఎన్జీవోస్ నాయకులు మున్వర్ ఆలీ టీజేఏసీ నాయకులు సూర్య ప్రకాష్ టీచర్, అంబేద్కర్ సంఘము సలహాదారు పోలప్ప, టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు వెంకటేష్, రాజు, పివైఎల్ జిల్లా నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

సెంటర్లు ఏర్పాటు చేసి, టోల్‌ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని అన్నారు. సర్వే కోసం భూమి యాజమాన్య పత్రం అత్యంత ముఖ్యమైనదని, సొంత ఇంటి స్థలం ఉందా, ఉంటే దానికి సంబంధించిన ధృవపత్రాలు, అవి లేని పక్షంలో ఇంటి పన్ను రసీదులు, తెల్ల రేషన్‌కార్డ్ వివరాలను పరిశీలించాలన్నారు. లబ్ధిదారుడితో పాటు ఇంటి పైకప్పు, స్థలానికి సంబందించిన చిత్రాలను యాప్‌లో సక్రమంగా అప్లోడ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందు బాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, తహసీల్దార్‌లు, మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో సర్వే పనులను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, డి.పి.ఓ శ్యామ్ సుందర్, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆశీర్వాదంతోనే అధికారంలోకి

మొదటి పేజీ తరువాయి భాగం..

మన నియోజకవర్గానికి సుమారు 17 వేల ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, అధికారులే మీ ఇంటికి వచ్చి సమాచారం సేకరించి, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారి జాబితా చేస్తారని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు పేరుతో దగా చేసిందని ఆయన ఆరోపించారు. ఎవరైనా అధికారులు కానీ మా కార్యకర్తలకు, నాయకులకు కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వరాదని, ఆయన సూచించారు. ఎవరైనా మిమ్మల్ని డబ్బులు అడిగితే మా కార్యాలయంలో తెలియజేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ, వెంకటాద్రి, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, బొట్టు శ్రీను, యాదిరెడ్డి, వేపూరు రఘు, నవనీత, నర్సింహులు, శ్రీనివాస్ యాదవ్, రమేష్ యాదవ్, గోనే శ్రీనివాస్, అబ్దుల్ హక్, మహ్మద్ కలీం, తెలుగు గూడెం ఆంజనేయులు, యాదన్న యాదవ్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

మొదటి పేజీ తరువాయి భాగం..

ఎలాంటి అసౌకర్యం కలకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూలైన్ల వద్ద, పార్కింగ్ వద్ద పటిష్టమైన బారికేడ్ల వ్యవస్థ ఏర్పాటు చేయాలని, మంచినీటి కొరత లేకుండా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించాలన్నారు. పరిశుభ్రతను దృష్టి పెట్టుకొని శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ కృష్ణయ్య, దేవస్థానం చైర్మన్ రాఘవేంద్ర చారి, ఈవో కవిత, టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్ కుమార్‌రెడ్డి, దేవరకద్ర, కాంకుట్ల కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు అంజల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఎస్సై నాగన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఫారుక్ అలీ, నాయకులు హనుమంత్‌రెడ్డి, జవహర్, చిన్నరాజమూర్ గోపాల్, గౌనిరాము, గోవర్ధన్‌రెడ్డి, శ్రీను, రాంపండు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్వమల్లయ్య

**ధన్వాడ, డిసెంబరు 13: ప్రభాతవార్త:** బూత్ కమిటీ అధ్యక్షులు రాబోయో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటే విధంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్వమల్లయ్య అన్నారు. ధన్వాడమండలం గున్ముక్ల, మంత్రోనిపల్లి గ్రామాల్లో శుక్రవారం బూత్ కమిటీలను ఎన్నుకున్నారు మంత్రోనపల్లి శ్రీకాంత్, గున్ముక బూత్ కమిటీ అధ్యక్షునిగా తిరుపతిలను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మల్లయ్య మాట్లాడుతు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవలన్నారు. కొత్తగా ఎన్నికైన వారిని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కృష్ణయ్య, హన్మిరెడ్డి , రవికుమార్, రాములు వంశిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## తపోవన్ హైస్కూల్లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**దేవరకద్ర, డిసెంబరు13 ప్రభాతవార్త:** మండలంలోని దోకూరు సమీపంలో గల తపోవన్ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులచే తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రములకు సంబంధించి వివిధ అంశాల పట్ల ప్రతిభాపాటవాలను విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనను పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడ్ కోఆర్డినేటర్ శుభశ్రీ మరియు పాఠశాల ప్రిన్సిపల్ వర్కుటి నిరంజన్‌రెడ్డితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు, అమీర్, అమర్నాథ్, అనురాధ, ఉమ, అపర్ణ, సబీహ్, పావని, కల్యాణి, స్వప్న, శిరీష, భార్గవి, గౌతమి, కరిష్మా, రీతు, కనీస్, స్వర్ణలత, మౌనిక పాల్గొన్నారు.

## సైకిల్‌పై శబరిమలకు..

**మహబూబ్‌నగర్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** శబరిమల అయ్యప్ప దీక్షలో భాగంగా స్వామి దర్శనానికి గౌని సుధీర్‌రెడ్డి స్వామి సైకిల్ పై బయలుదేరారు. ఈ సందర్భంగా స్వామిని మహబూబ్‌నగర్‌లో మఠం మయుర్నాథ్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అరవింద్ గౌడ్ స్వామి, రాచాల శ్రీధర్ స్వామి, మనోజ్ స్వామి, జెట్టం మహేష్, గిరి స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీమాత పల్లకిసేవ

**దేవరకద్ర,డిసెంబరు 13 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికిఅర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలోప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకుదర్శనమిచ్చారు.భక్తులకుఅల్పాహారంఏర్పాటుచేశారు.అమ్మవారికిఅభిషేకం నిర్వహించారు.
**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేకఅభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘంఅధ్యక్షురాలుగుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## చిరుత సంచారం: భయాందోళనలో రైతులు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రం సమీపంలోని గిద్దగుట్ట, బొందికుంట అడవి ప్రాంతాల్లో చిరుత గత వారం రోజుల నుండి విస్తృతంగా సంచారం చేస్తుంది. దామరగిద్ద గ్రామానికి చెందిన రైతు కొడ్లి సిద్దన్న రోజు మాదిరిగా గేదె, దూడను గుడిసెలో కట్టేసి ఇంటికి వచ్చేవాడు. 12వ తేదీరోజు రాత్రి అడవిలో సంచరిస్తున్న చిరుత తినింది. మరుసటి రోజు ట్రాక్టర్ పై పొలాలకు వెళుతున్నరైతులు చిరుత కాన వచ్చినట్లు తెలియజేస్తున్నారు. పొలాలకు వెళ్లాలంటే భయాందోళనకు గురి అవుతున్నారు. ఇది ఇలా ఉండగా అడవి పందుల బెడద ఎక్కువ ఉండడంతో వేరుచెనగా పంట రక్షణ కోసం రాత్రి సమయంలో వెళ్లవలసిన పరిస్థితి ఉందన్నారు.చిరుతపులి సంచారం విషయాన్ని పట్టించుకునేవారు లేరన్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు తెలియజేస్తున్నారు. ఈ ప్రాంతంలో రోజురోజుకు చిరుతపులులా సంచారం రైతులు తెలియజేస్తున్నారు.

## ఏటీఎంను ధ్వంసం చేసిన వ్యక్తి రిమాండ్‌కు తరలింపు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని కెబిఎస్ బ్యాంకు పక్కన గల కేబీఎస్ ఏటీఎంలో గుర్తు తెలియని వ్యక్తి గత రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఏటీఎం లోకి చొరబడి ఏటీఎం ధ్వంసం చేసి అందులో ఉన్న డబ్బులు దొంగతనం చేయడానికి ప్రయత్నం చేశాడు కానీ డబ్బులు ఏమి పోలేదు అని కెబిఎస్ బ్యాంక్ మేనేజర్ తెలిపారు. పి. బాల వెంకటన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నారాయణపేట టౌన్ పోలీసులు కేవలం రెండు గంటల్లోనే దొంగతనానికి పాల్పడిన నారాయణపేట కురువగేరికి చెందిన తోళ్ల మల్లేష్ 40 సంవత్సరాల అనే వ్యక్తిని పట్టుకొని అట్టి ఏటీఎం ను ధ్వంసం చేసి డబ్బులు దొంగిలించ ప్రయత్నించడానికి ఉపయోగించిన ఒక కొడవల్లి అతని వద్ద నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది కేవలం రెండు గంటల్లోనే ఇట్టి కేసు చేదించి నిందితుని పట్టుకున్న నారాయణపేట టౌన్ పోలీసులను ఎస్సై వెంకటేశ్వర్లును, ఎస్సై 2 కృష్ణ దేవ్, రాము, ఆంజనేయులు, లింగ మూర్తిలను నారాయణపేట సీఐ శివశంకర్ అభినందించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ

**పెబ్బేరు డిసెంబరు 13 ప్రభాతవార్త :** మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఇన్చార్జి అదనపు కలెక్టర్ సీఈఓ శ్రీ యాదయ్య మండలంలోని కంచిరావుపల్లి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ఆన్లైన్‌లో నమోదు చేయుచున్న ఇంటి వివరములను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శిని మల్లయ్య వివరాలు మొబైల్ యాప్‌లో సరిగ్గా చేస్తున్నారా లేద అని పరిశీలించారు. అదే విధంగా పెబ్బేర్ లో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల స్కూలును పరిశీలించారు. అక్కడ వంటగదిని పరిశీలిన అనంతరం వంట పాత్రలు శుభ్రంగా ఉన్నాయో లేదో అని కూడా పరిశీలించడం జరిగింది. అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ ని హాస్టల్ వార్డెన్ ని పిల్లలకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా నాణ్యమైన భోజనం కల్పించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్ర, ఎంపీ ఓ రోజా, కంచిరావుపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, ఎంజెపి స్కూల్ ప్రిన్సిపాల్, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ అకాడమిక్ రివ్యూలు

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 13 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా లో ఇంటర్ విద్యాధికారి చేపట్టిన అకడమిక్ రివ్యూ మీటింగులు నేటితో ముగిసాయని జిల్లాలోని 12 ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు చెందిన అధ్యాపకులకు రోజుకు మూడు సబ్జెక్ట్స్ చొప్పున 13 సబ్జెక్ట్ ల అధ్యాపకులకు నాలుగు రోజులు రివ్యూ మీటుంగులు నిర్వహించినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య తెలిపారు. ఈ సమీక్ష సమావేశాలలో సిలబస్ ను సకాలంలో పూర్తిచేయడం, రాబోయే వార్షిక పరిక్షల లో ఉత్తీర్ణత శాతం పెంపొందించడం, విద్యార్థుల హాజరుశాతం పెంచడానికి తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడం, స్టడీఅవర్స్ నిర్వహించడం, 90 రోజుల అకడమిక్ ప్లాన్ అమలుపరచడం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం, వంటి విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మొదటిరోజు 33 మంది అధ్యాపకులు, రెండవరోజు 35 మంది, మూడవ రోజు28 మంది, నాల్గవ రోజు 25మంది, నాలుగు రోజులుగా మొత్తం 121 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశాలు నిర్వహించినందులకు పలువురు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి, కొత్తకోట ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ఉండాలి

**కొత్తకోట డిసెంబరు 13 ప్రభాతవార్త:** ప్రముఖ వ్యాపారవేత్త రైతు ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్స్అసోసియేషన్ కోశాధికారి విశ్వనాథం వెంకటరమణ వివాహం సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. కొత్తకోట పట్టణ కేంద్రంలోని భూతనాథ అయ్యప్ప అన్నదాన క్షేత్రంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు నటరాజ్ గురుస్వామి ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన క్షేత్రంలో శాశ్వత సభ్యునిగా ఉన్న ఆయన ప్రతి సంవత్సరంలాగే అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసారు.ప్రతీ ఒక్కరు భక్తి భావంతో ఉండాలని అప్పుడే మానవుడికి మనశాంతి, ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దూపం నాగరాజు గురుస్వామి,ప్రధానకార్యదర్శి అనిల్ గురుస్వామి,కోశాధికారి గంగాధర్ గురుస్వామి, కిషోర్ గురుస్వామి, బాలకృష్ణ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆర్థిక సాయం

**రాజాపూర్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుచ్చర్ కల్ గ్రామానికి చెందిన బంద్రా లక్ష్మయ్య (60) పారిశుద్ధ్య కార్మికుడు మరణించడం జరిగింది. సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే డా. సి లక్ష్మారెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు రూ.5000/ ఆర్థిక సహాయన్ని గ్రామ పాలకవర్గ సభ్యులు, సిఎల్ఆర్ యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధారాణి ఆనంద్‌గౌడ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ బోయ శ్రీశైలం,మాజీ ఉప సర్పంచ్ వెంకటమ్మ,మాజీ వార్డ్ మెంబెర్స్ షబానా బేగం, లక్ష్మమ్మ, రాములు,మల్లేష్,రాజు, రాజుగౌడ్, నరసమ్మ, జయమ్మ, శివలింగం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుకృష్ణయ్య,జంగయ్య, శ్రీను,చెన్నయ్య,బాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**వెల్దండ, డిసెంబరు 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండల్‌యాదవ్ తల్లి మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ సాయి కుమార్ ద్వారా బాధిత కుటుంబానికి అందించారు. పరామర్శించిన వారిలో డైరెక్టర్ నాగుల నాయక్ తో పాటు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థి

**ఉప్పునుంతల, డిసెంబరు 13 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో గత మూడు రోజుల నుంచి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల వైజ్ఞానిక ప్రదర్శనలో లింగోటం గ్రామం సమీపంలో ఉన్న ఆక్స్ఫర్డ్ మోడల్ స్కూల్లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని సోనియా 2,3 షేప్స్ అండ్ గణితం లాజిక్ మ్యాజిక్ అండ్ ఫైండ్ ఏజ్ ప్రదర్శనలో మొదటి భానుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికై జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నట్లు ఆక్స్ఫర్డ్ మోడల్ స్కూల్ హెడ్మాస్టర్ ఎన్నిగం శేఖర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని మొదటి బహుమతి కైవసం చేసుకుని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని సోనియాను శుక్రవారం ఆక్స్ఫర్డ్ స్కూల్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమెను ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు. అభినందించిన వారిలో ఆక్స్ఫర్డ్ మోడల్ స్కూల్ హెడ్మాస్టర్ ఎన్నిగం శేఖర్ తోపాటు ఉపాధ్యాయుడు చందర్ లాల్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

### ■దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



కొత్తకోటలో ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**కొత్తకోట డిసెంబరు 13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పార్టీలకతీతంగా పారదర్శకంగా నిర్వహిస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంపక్కన ఇందిరమ్మ మోడల్ ఇల్లునిర్మాణం కొరకు భూమిపూజా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇప్పుడు కూడా అదే తరహాలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి పేదింటి కళ నెరవేరుస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చినహామీలను అమలు చేసుకుంటూ నిరుపేదలకు సొంత స్థలం ఉన్న వారికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆ దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం మిత్తిలు కడుతు ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే మాజీ మంత్రి హరీష్ రావు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. 5లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి వల్ల ఇంకొంచం అదనంగా డబ్బులు వేసుకొని ఇంకా కొంచంనాణ్యవంతంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవచ్చని సూచించారు. రాష్టంలో మొత్తం 4లక్షల 50 వేల ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో దేవరకద్ర నియోజకవర్గానికి 3500ఇండ్లు వచ్చాయని వాటిని పారదర్శకంగా అమలు చేస్తామని చెప్పారు. ఇండ్ల నిర్మాణం కొరకు గ్రామాలలో అధికారులు సర్వే చేస్తున్నారని సూచించారు. ఎంపికైనా లబ్ధిదారులకు 3 విడతల్లో డబ్బులు అందుతాయని చెప్పారు. దేవరకద్ర నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు ఉన్నాయని ఎక్కువ జనాభా కూడా ఉందని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి మరో 500 ఇండ్లు తీసుకొచ్చి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఇస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ చెన్నమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, సీనియర్ నాయకులురావులకర్ణాకర్‌రెడ్డి,డాక్టర్ బాబు, కృష్ణారెడ్డి, బోయజ్, నరేందంరెడ్డి, శేఖర్‌రెడ్డి, వేముల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ముస్తఫా,మోహన్‌రెడ్డి, బాలరాజ్ యాదవ్, సాయిలు యాదవ్, మాసన్న, సోషల్ మీడియా అమ్మపల్లి బాలకృష్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి, రాములు యాదవ్, శివరాములు, బొందల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాలో యువతకు ఉపాధి కరువు

### ■బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**గద్వాల టౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చి 10 ఏళ్ళు పూర్తి అయిన రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా యువత బతుకుల్లో మార్పులు రావట్లేదనీ, రాష్ట్రంలో ప్రజలకు ఉపాధి చూపి వలసలను ఆపాలని జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలో ఏర్పాటు చేసినవిలేకర్ల సమావేశంలో జిల్లాఅధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే నీళ్ల,నిధులు,నియామకాలు వస్తాయని ఆశతో ఉన్న వారికి నిరాశే మిగిలిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పుడు యువతకు ఉపాధి కొరకు సిఎంఈ వై స్కీం, బీసీ,ఎస్సీ మైనారిటీ, కార్పొరేషన్ క్రింద లోన్ లు ఇచ్చేవి వాటితో ఉపాది ఏర్పాటు చేసుకొని వాళ్ళ కాళ్ళ మీద స్వతాగా నిలబడే వారనీ, ప్రతి వ్యక్తి ఆత్మగౌరవంతో ధైర్యంగా బ్రతికేవారు అని తెలిపారు.రాష్ట్రం బాగుండాలని ఆలోచన చేసేవారు. యువత మీద దృష్టి పెట్టాలన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్నో కొత్త కొత్త స్కీం లు పెట్టి యువతకు ఉపాధి కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టిగా వుండేటట్టు చేస్తున్నారనీ తెలిపారు. యువత కోసం కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన క్రింద 1 లక్ష రూపాయలు, స్ట్రీట్ వెండర్ పేరిట 10000 నుండి 50000 వరకు వడ్డీ లేని రుణం, ముద్రలోన్ పేరిట 50 వేల నుండి 20 లక్షల వరకు లోన్ సదుపాయం, పిఎంఈజిపి లోన్, నేషనల్ లైవ్ మిషన్ పేరిట 1కోటి వరకు రుణం ఇస్తూ 50 మాఫీ చేస్తున్నారనీ అన్నారు. స్టాటప్ ఇండియా, పేరిట,స్టాండప్ ఇండియా పేరిట అద్భుతాలు సృష్టించి మేకిన్ ఇండియా అంటూ ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం నుంచి ఎగుమతి చేసి కొత్త తరానికి ఆదర్శగా యువతను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అన్ని కార్పొరేషన్ ల ద్వారాలోన్‌లు ఇప్పించి యువతను ప్రోత్సహించాలని జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.ఊరు ఊరికి మద్యం షాప్ లు కాదు రావాల్సింది గ్రామగ్రామాన యువతను ప్రోత్సహించి వారిలో నైపుణ్యాలను వెలికితీసి ప్రతి ఒక్కరిని ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేసి దేశానికి ఆదర్శంగా వుండేటట్టు తెలంగాణను తీర్చిదిద్దాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటె ,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ రెడ్డి, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగెర శివారెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు దేవదాసు,ఐటీ సెల్ కో కన్వీనర్ చిత్తారి కిరణ్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఢిల్లీ వాలాకృష్ణ, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ పథకాలతో అనేక లాభాలు

### గ్రామాల్లో ప్రజలందరికి పథకాలు అందేలా చూడాలి : వనపర్తి డివిజన్ పర్యవేక్షణ అధికారి భూమన్న



తపాలా సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

**తెల్కపల్లి, డిసెంబరు13 ప్రభాతవార్త:** తపాలా శాఖలో ప్రజలకు ఉపయోగపడే పథకాలు ఎన్నో ఉన్నాయని వాటిని ఉపయోగించుకొని తమ కుటుంబానికి ఆర్థిక భరోసాను అందించాలని సూచించారు, మండల కేంద్రం తపాలా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన బీపీఎంల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, చిన్న మొత్తాల పొదుపుతో తమ కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసాను అందించే విధంగా పోస్టల్ రికరింగ్ డిపాజిట్లు బాలికల కోసం సుకన్య సమృద్ధి పథకం పీపీఎఫ్ సీనియర్ సిటిజన్ సేవింగ్ ఖాతా తదితర పథకాలతో పాటు గ్రామీణ తపాలా జీవిత బీమా పథకం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. వీటితోపాటు ప్రమాద బీమా పథకాలు కూడా ప్రస్తుతం తబలా శాఖలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు కేవలం ఏడాదికి 520 రూపాయలతో 10 లక్షల ప్రమాద బీమా పొందవచ్చని అదేవిధంగా కేవలం 2200 కు 15 లక్షల ఆరోగ్య భీమాపాలసీ కూడా అందుబాటులో ఉందని ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ పథకాల పట్ల అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచనలు చేశారు అనంతరం నేటి వరకు వనపర్తి డివిజన్ పరిధిలో తపాలా జీవిత బీమా పాలసీలు ప్రీమియం అత్యధికంగా చేసిన గౌరెడ్డిపల్లి బిపిఎం జిలకర శంకరయ్య ను తెల్కపల్లి సబ్ ఆఫీసు పరిధి లో అత్యధికంగా సేవింగ్ ఖాతాలను చేర్పించిన రాకుండా బిపిఎం ఇందిరను తపాలా సూపరెంటెండెంట్ భూమన్న నాగర్ కర్నూల్ సబ్ డివిజనల్ అధికారి సృజన నాయక్ వారిని ఘనంగా సన్మానించిఅభినందించారు కార్యక్రమంలో ఎంఓలు మహమూద్ ఖాన్, జగన్ సబ్ పోస్ట్ మాస్టర్ ప్రవీణ్‌కుమార్, తపాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు మోడల్ భవనానికి భూమి పూజ




భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, డిసెంబరు13 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మోడల్ భవనానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో బాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, దానిలో భాగంగా నమూన ఇళ్ళ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కౌన్సిలర్‌లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** ప్రింటింగ్ లో ఉన్ననాలుగు డిఏపసలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరుతూ శుక్రవారం నారాయణపేట మండలంలోని కోటకొండ, తిరుమలపూర్, అప్పంపల్లి, కొల్లంపల్లి తదితర పాఠశాలల యందు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కొల్లంపల్లి ప్రాథమిక పాఠశాలలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడ్డ నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని, పిఆర్‌సి కమిటీ నుండి నివేదిక తెప్పించుకొని పిఆర్‌సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయిన ఇంకా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించ లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,స్వాతి, భీమేశ్వరి, ఉపాధ్యాయులు శంకర్ నాయక్, కళాబాయి, మోనికలు పాల్గొన్నారు.



## నూతన కోర్టు నిర్మాణం కోసం స్థల పరిశీలన



నూతన కోర్టు నిర్మాణ స్థలం పరిశీలిస్తున్న న్యాయవాదులు

**గద్వాల డిసెంబరు13 ప్రభాతవార్త:** కర్నూలు, హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి వెళ్లే గద్వాల ఎర్రవల్లి జాతీయ రహదారి 44 రోడ్డు లో నూతన కోర్టు నిర్మాణం కోసం సీనియర్ న్యాయ వాదులు, గద్వాల బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శులు పుజారి శ్రీధర్, మధు సూదన్ బాబులతో పాటు మరో కొంత మంది న్యాయ వాదులు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. కోర్టు నిర్మాణ నిమిత్తం క్షేత్ర స్థాయి సందర్శన కోసం సమాయత్తం కావాలని న్యాయవాదులు గద్వాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన స్థల నిర్ణయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు మొత్తం సర్వే నెంబర్ 368లో ఖాళీ స్థలాలను పరిశీలించినట్లు న్యాయవాదులు తెలిపారు.అనంతపురం శివారులోని అనుకూల ప్రదేశాలు ఆమోదమైతే అధికారులకు నివేదించి అనుకూలత సాధించే దిశగా అడుగులు ముందుకు వేద్దామని నిబంధనల మేరకు అవసరమైనంత స్థలం అన్వేషించగలిగితే వెంటనే బార్ లో ఏకాభిప్రాయం సాధించి ఆమోదం పొందగలిగితే సత్వరం కోర్టు నిర్మాణం కోసం ఆటంకాలు తొలగిపోవచ్చుననే ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా కోర్టు సముదాయం నిర్మాణం కోసం మొత్తం 91 కోట్లు మంజూరు అయినట్లు వారు తెలిపారు. మొత్తం 12 కోర్ట్ హాల్‌ల నిర్మానాలతో పాటు క్వాటర్స్, ఇంకా మరి కొన్ని భవనాలు నిర్మించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## ఇసుక టిప్పర్ల పట్టివేత : కేసు నమోదు

**చిన్న చింతకుంట, డిసెంబరు 13 ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు టిప్పర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు.మహబూబ్ నగర్ కు చెందిన ఐదు టిప్పర్లు నారాయణపేట జిల్లా మాగనూరు మండలం నుంచి అక్రమంగా ఇసుకను నింపుకొని తరలిస్తుండగా బండర్ పల్లి వద్ద స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక టిప్పర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## 16న జరిగే ప్రజావాణి రద్దు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యం లో అధికారులు పరీక్ష విధులకు హాజరవుతున్నందున ఈ నెల తేది. 16.12.2024(16) న జరిగే ప్రజావాణిరద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి అన్నారు.

## వెల్టూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**ఉప్పునుంతల, డిసెంబరు 13 ప్రభాతవార్త:** మండలంలోని వెల్టూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పక్కా ఇండ్లు ఇందిరమ్మ పదం కింద నిర్మించాలని లక్ష్యంతో చేపట్టిన ఈ పథకం సంబంధించి ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తు ఆధారంగా గ్రామాలలో మొబైల్ యాప్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు సర్వే ప్రారంభించారు. అందులో భాగంగా ముడో రోజైన శుక్రవారం వెల్టూర్ గ్రామంలో చేపట్టిన సర్వే ప్రతిష్టాత్మక నిర్వహించారు. ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్, సిబ్బంది సైదులు గౌడ్, గోస్కిబాల్ రాజ్, గుద్దటి బాలరాజు, అబ్బు పాల్గొన్నారు.

## ధర్మదీక్ష పోస్టర్ విడుదల

**ధన్వాడ, డిసెంబరు13 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించాలని కోరుతు తపస్ సంఘం ఆధ్వర్యంలో చలో ఇందిరా పార్కు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తపస్ సంఘం జిల్లా కోశాధికారి కనకప్ప అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో దర్మగ్రహ దీక్ష పోస్టర్లను విడుదల చేశారు. ఈనెల 17న ఇందిరా పార్కు వద్ద పెండింగ్ బిల్లులు, 4 డీఏలు,317 జీవోను నవరించిస్థానికత ఆధారంగా ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు కేటాయించాలని డిమాండ్ చేస్తు దర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ సంఘం బాధ్యులు సికిందర్, అశోక్, నరసింహ్మాచారి, వెంకటమ్మ,రేఖ, హరిదా సుల్తాన, నర్మద, శ్రీలత, శ్రీను, జగదీష్ పాల్గొన్నారు.

## పాఠశాలలో రికార్డుల పరిశీలన

**లింగాల, డిసెంబరు13 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా పాఠశాలలను శుక్రవారం మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ పరిశీలించారు. లింగాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు కె.సి తాండా, ధారారం పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ విధిగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కోరారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అపార్ ఐడి కార్డు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

## రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని ఎర్సన్ పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలోని నిరుపేద రేషన్ లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామంలోనే నూతనంగా రేషన్ షాపును మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. ఇకపై రేషన్ సరుకుల కోసం గ్రామస్తులు వేరే గ్రామానికి వెళ్లే అవసరం లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగి బండి నడిపిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష

**నారాయణపేట టౌన్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన జినిగె వెంకటేష్ (26) అనే వ్యక్తి మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతుండగా తేది 11.12.2024 నాడు దామరగిద్ద పోలీసులు వాహనాల తనిఖీల్లో డ్రంక్ డ్రైవ్ నిర్వహిస్తే జి. వెంకటేష్ మద్యం అధిక మోతాదులో తాగిండని అతనిపై కేసు నమోదు చేయాగా శుక్రవారం తేది 13.12.2024 కోర్టు కోస్గి నందు కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎల్లప్పను హాజరు పరచగా మెజిస్ట్రేట్ ఫర్వీన్ బేగం జె. వెంకటేష్‌కి రెండు రోజుల జైలు శిక్ష విధించారు .అతనిని రిమాండ్ తరలించినట్లు ఎస్సై రాజు తెలిపారు. కావున మద్యం సేవించి వాహనాలు నడప రాదని ఒకవేళ నడిపితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్య తీసు కోవడం జరుగుతుందని ఎస్సై రాజు తెలిపారు.

## బైకు బోల్తా పడి వ్యక్తి మృతి

**తెలకపల్లి, డిసెంబరు13 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం బోల్తా పడి ఒక వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాలు ప్రకారం హైదరాబాదులోని బడంగ్ పేటకు చెందిన ముగ్గురు స్నేహితులు గురువారం రాత్రి తెలకపల్లి మండలం గోలగుండం గ్రామానికి చెందిన చింతకుంట్ల ఆంజనేయులు తమ్ముని పుట్టినరోజు వేడుకలకు చింతకుంట్ల ఆంజనేయులు, క్యాసనపల్లి ప్రభుదేవా, అఖిల్ అనే ముగ్గురు స్నేహితులు టీజీ 09ఏ4032 టీఆర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి మూలమలుపు వద్ద అదుపుతప్పి చెట్టుకుఢీకొని బోల్తాపడగా ద్విచక్ర వాహనం నడుపుతున్న ప్రభుదేవా(18) అక్కడికక్కడే మృతి చెందగా తెలకపల్లి మండలం గోలగుండం గ్రామానికి చెందిన ఆంజనేయులు, బడంగ్ పేటకు చెందిన గోరిగ అఖిల్‌లకు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై తెలిపారు.మృతుని తండ్రి చిన్న గురువయ్య శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి నరేష్ తెలిపారు.

## ఘనంగా సీఎం కప్ క్రీడా సంబరాలు

**పానుగల్ డిసెంబరు13 ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా కొనసాగిన సీఎం కప్ క్రీడా సంబరాలు శుక్రవారంతో ముగిశాయి. శుక్రవారం మండల కేంద్రంలో కొనసాగిన సీఎం కప్ ప్రతిభ కనబరిచిన విజేతలు జట్లు జిల్లా స్థాయి కి చేరుకున్నట్లు ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. ముందుగా మండల స్థాయి సీఎం గా పోటీలను స్థానిక తహశీల్దార్ సత్యనారాయణ రెడ్డి ఎంపీడీఓ గోవిందరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం విజేతలుగా నిలిచిన జట్లను అభినందించారు.ఈ క్రీడలను ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు గోవిందు, శ్రీదేవి, పద్మ, శ్యామలలు నిర్వహించారు. మండల స్థాయిలో వాలీ బాల్ బాలుర విభాగం జడ్పిహెచ్ఎస్ కేతేపల్లి కబడ్డీ బాలుర విభాగం జడ్పిహెచ్ఎస్ కేతేపల్లి కబడ్డీ బాలికల విభాగం జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పానగల్ జట్లు నిలిచాయి.క్రీడల నిర్వహణలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు గోవిందు, శ్రీదేవి, పద్మ, శ్యామల లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి విజయ్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

**పానగల్ డిసెంబరు 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దొండాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్యామలమ్మ అత్త టిఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి మాతృమూర్తి అయినా తారకమ్మ శుక్రవారం అకాలంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ్రామానికి చేరుకుని పూల మాల వేసి వారు నడిపించారు. అనంతరం మృతురాలి కుమారుడు టిఆర్ఎస్ మండల నాయకులు సుధాకర్ రెడ్డినీ పరామర్శించారు. అనంతరం మృతురాలి అంతిమయాత్రలో పాల్గొని పాడెను మోసి ఆమెపై తనకున్న అభిమానాన్ని ఆయన చాటుకున్నారు.ఆయన వెంట జిల్లా ఎస్టీ సెల్ నాయకులు శేఖర్ నాయక్ ,మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.